సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జెకే మహేశ్వరిని కలిసిన జిల్లా న్యాయమూర్తి, కలెక్టర్

విశాలాంధ్ర.-విజయనగరం: సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జెకే మహేశ్వరిని, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కళ్యాణ చక్రవర్తి, జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కలిశారు. అరకు నుంచి విశాఖ వెళ్తున్న జస్టిస్ మహేశ్వరిని, ఎస్.కోట వద్ద మర్యాద పూర్వకంగా కలిసి, పుష్ప గుచ్చాలు అందించారు. అడిషనల్ సబ్ జడ్జ్ వీవీ రాజేంద్రకుమార్, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి మీనాదేవి, ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి ఎం.శ్రీనివాసరావు, ఎస్.కోట కోర్టు న్యాయమూర్తి ఎస్. వాణి, కొత్తవలస కోర్టు న్యాయమూర్తి విజయచందర్ కూడా పుష్ప గుచ్చాలు అందజేశారు. కార్యక్రమంలో విజయనగరం ఆర్డీవో ఎం.వి. సూర్యకళ, డిఎస్పీ గోవిందరావు, తహసీల్దార్ అరుణకుమారి కూడా పాల్గొన్నారు.

నూతన ఆర్టీసీ బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట పట్టణ కేంద్రంలో గల స్థానిక ఆర్టీసీ డిపో నందు శృంగవరపుకోట విశాఖపట్నం అల్ట్రా పల్లె వెలుగు నూతన బస్సు సేవలను ప్రారంభించిన శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి నూతన బస్సు సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నష్టాల బాటలో ఉన్న ఆర్టీసీ విభాగం మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టి పూర్వవైభవం తీసుకొచ్చే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటారని అలాగే రాబోయే రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ రమేష్, సూపర్వైజర్ సన్నీ బాబు, ఆర్ ఎస్ బి ఐ చెప్పా వేణు మరియు ఎస్.కోట మండల వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి గారు, ఎంపీపీ సంది సోమేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, జడ్పిటిసి అభ్యర్థి భీశెట్టి అరుణ,క్లస్టర్ ఇంచార్జ్ కాపుగంటి వాసు, మాజీ ఎంపిటిసిలు కనిశెట్టి ఈశ్వరరావు,దుల్ల వెంకటరావు,పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు పొట్నూరు సాయి రాం,బోనంగి జ్యోతి,సొంగ కృష్ణ, హైటెక్ సురేష్,తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ గారూ .. మీరైనా డబ్బులు ఇప్పించండి..

రైతులకు అందని ధాన్యం రవాణా,కళాసీ చార్జీలు

విశాలాంధ్ర-జామి: తాము రవాణా చేసిన ధాన్యంకు ప్రభుత్వం ఇచ్చిన రవాణా, కళాసీ చార్జీల మొత్తాన్ని పిఎసిఎస్‌లలో దాచుకున్నారని, అడిగితే ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని మీరైనా జోక్యం చేసుకుని మా డబ్బులు ఇప్పించాలని జామి మండలంలోని రైతులు కలెక్టర్‌ను కోరుతున్నారు. 2021 ఏడాది ధాన్యం మిల్లులకు సరఫరా చేసిన సమయంలో రవాణా, కళాసీ చార్జీల కింద జామి సొసైటీకి దాదాపు 13లక్షలు, అన్నంరాజుపేట సొసైటీకి దాదాపు 8లక్షల చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఏళ్ళ తరబడి వాటిని ఆయా సొసైటీల ఖాతాలలోనే నిల్వ ఉంచారు. రైతులకు ఇవ్వకుండా అనేక అడ్డంకులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఇవ్వకపోతే త్వరలోనే కలెక్టర్ గ్రీవెన్స్‌కు వినతి పత్రం అందజేస్తామని సిపిఐకు చెందిన పలువురు నేతలు హెచ్చరిస్తున్నారు.

పట్టణంలో గ్రామ సింహాల స్వైర విహారం

నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు

విశాలాంధ్ర- శృంగవరపు కోట : శృంగవరపుకోట పట్టణ కేంద్రంలో వీధి కుక్కల స్వైర విహారం చేస్తున్నటువంటి సంఘటన వీధుల్లో స్వేచ్ఛగా తిరిగే చిన్నారులను వీధి కుక్కలు బలి చేసుకున్నటువంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్న నేపథ్యంలో పట్టణంలోని వీధి కుక్కలకి అడ్డు అదుపు లేకుండా పోతుంది సాయంత్రము మరియు రాత్రి సమయాలలో ఈ విధి కుక్కలు, వాహనాలపై ప్రయాణిస్తున్న వ్యక్తులను వెంటలాడుతూ వారిని కరిచేటువంటి పరిస్థితులు తలెత్తుతున్నాయి కనుక పంచాయతీ అధికారులు, డాగ్ స్క్వాడ్ సరైన చర్యలు తీసుకొని ప్రమాదాలు జరిగిన తర్వాత బాధపడటం కంటే ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా ముందస్తు చర్యలు తీసుకొని వీధి కుక్కలు బెడద నుండి గ్రామ ప్రజలను రక్షించవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ఎమ్మెల్సీగా ఏకగ్రీవం గా ఎన్నికైన బొత్స సత్యనారాయణ ని శనివారం మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం లో ఆయనతో విజయనగరం జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షులు బొత్స కాశినాయుడు,పిఎసిఎస్ అధ్యక్షులు బొమ్మి అప్పలనాయుడు జేసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్ ఉన్నారు.

నులి పురుగుల నివారణకు అవగాహన.

విశాలాంధ్ర- దత్తి రాజేరు: మండల పరిషత్ కార్యాలయంలో ప్రాథమిక వైద్యాధికారి ఆనంద్ శనివారం వివిధ శాఖల అధికారులతో నులిపురు గులు నివారణకు అవగాహనా కార్యక్రమం నర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వచ్చే నెల అనగా సెప్టెంబర్ 17న జరగబోయే నులిపురుగులు నివారణకు కోసం పిల్లలు మరియు యుక్తవయసులో ఉన్న వాళ్ళు ఈ మందును వేసుకోవాలని తెలియజేసారు. తద్వారా రక్త హీనత, పోషకహారం లోపం లేకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం సంవత్స రంలో రెండుసార్లు ఉంటుందని తెలియజేసారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, ఎంఈఓ, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైని కలిసిన టీడీపీ, జనసేన నాయకులు



విశాలాంధ్ర-డెంకాడ: డెంకాడ మండలం పోలీస్ స్టేషన్ కి కొత్తగా వచ్చిన ఎస్సై సన్యాసి నాయుని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు సబ్బవరపు బుజ్జి .వెంకటరావు కిలపర్తి శంకర్రావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

డాక్టర్లు, ప్రజాసంఘాలు, ఐఎంఏ నేతలు, ప్రదర్శన, ధర్నా

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: కలకత్తామెడికల్ కాలేజీ విద్యార్థినీ, డాక్టరు మౌమిత డ్యూటీలో ఉండగా సామూహికంగా అత్యాచారం చేసి, అతి క్రూరంగా చంపిన దుర్ఘటనకు నిరసనగా శనివారం పట్టణంలో డాక్టర్లు, మెడికల్ సిబ్బంది ప్రజాసంఘాలు కలిసి ఐఎంఏ హాలు వద్ద నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టరు బిఆర్ అంబేద్కర్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఐఎంఏ రాష్ట్రఅధ్యక్షులు, డాక్టరు జెసి నాయుడు, పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి రెడ్డిశంకరరావు, ఐఎంఏ మహిళా నేత డాక్టర్ సన్యాసమ్మ మాట్లాడుతూ అత్యాచారం, హత్య కేసులో న్యాయం జరగాలని, డాక్టరు పై జరుగుతున్న భౌతిక దాడులు ఆపాలని, వెంటనే ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు తిరుమల ప్రసాద్, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ అశోక్, కార్యదర్శి లెంక డాక్టర్. శ్రీనివాస్, జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజగోపాల్, మెడికల్ రిప్రజెంటిటివ్స్,యూనియన్ నాయకులు శ్రీను, భగావాన్, మూర్తి ప్రజాసంఘాల నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేయాలి

ఐఎంఏ వైద్య సంఘం భారీ ర్యాలీ

విశాలాంధ్ర-బొబ్బిలి: పశ్చిమ బెంగాల్ రాజధాని, కోల్‌కతా నగరం, ఆర్జీ కార్ వైద్య కళాశాలలో జూనియర్ వైద్యురాలి పై అత్యాచారం, హత్యకు పాల్పడ్డ దుండగులను కఠినంగా శిక్షించాలని అందుకు హైకోర్టు సిట్టింగ్ జడ్జి చే న్యాయ విచారణ జరిపించాలని, జరిగిన లైంగిక దాడి, హత్యను ఖండిస్తూ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రెడ్డి కాశినాయుడు, ప్రభుత్వ వైద్యులు గుల్ల రామ నరేష్ లు ఆధ్వర్యంలో

ప్రభుత్వ ప్రైవేటు వైద్యులు, సిబ్బంది సంఘటన నిరసిస్తూ ప్రభుత్వాసుపత్రి నుండి జూనియర్ వైద్యురాలని అచ్చ అత్యాచారానికి పాల్పడిన అంతకులను కఠినంగా శిక్షించాలని, వైద్యులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కార్యాలయం వద్ద కు చేరుకొని తహశీల్దార్ ఎం శ్రీను కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం స్థానిక డీఎస్పీ కార్యాలయం కు చేరుకుని స్థానిక డి.ఎస్.పి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంకు చేరుకుని డిటికి వినతిపత్రం అందజేశారు .విధి నిర్వహణలో ఉన్న వైద్యులకు మరియు వైద్య సిబ్బందికి పూర్తిస్థాయిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక రక్షణ చట్టం చేసి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

రోడ్డెక్కిన ప్రభుత్వ వైద్య సిబ్బంది

నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఈనెల 8న పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్తాలోని వైద్య విద్యార్థిని పై జరిగిన లైంగిక దాడి ని వ్యతిరేకిస్తూ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది శనివారం నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ ప్రాణం పోసే వైద్య రంగానికి చెందిన మా మీదనే ఇటువంటి దాడులు జరుగుతుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని ఇటీవల మహిళలపై అత్యాచారాలు ఎక్కువైపోయాయని శాంతి భద్రతలకు కాపాడవలసిన ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని వాపోయారు. ఈ సందర్భంగా ఈఎన్టీ వైద్య నిపుణులు ఉదయ్ మాట్లాడుతూ సమాజంలో స్త్రీలపై జరుగుతున్న అన్యాయాలు అరికట్టడానికై ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఐఎంఏ, ఎస్ కోట సామాజిక ఆసుపత్రి సిబ్బంది కలసి స్థానిక దేవి జంక్షన్ వద్ద రాస్తారోకో నిర్వహించారు కార్యక్రమానంతరం ఎమ్మార్వో అరుణ కుమారికి వైద్య విద్యార్థులపై జరిగిన అత్యాచారానికి కారణమైన వాళ్ళని కఠిన శిక్షలు విధించాలంటూ ఇకపై ఇలాంటి చర్యలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలంటూ వైద్య సిబ్బంది వినతి పత్రం అందించారు.

ట్రైనీ డాక్టర్ పై హత్యాచార దోషులను ఉరి తీయాలి

మండల మాల మహానాడు నేతల డిమాండ్

వేపాడ : కోల్ కత్తా లోని ఆర్జీకర్ కళాశాలలో ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం, హత్యకు పాల్పడిన దోషులను త్వరగా పట్టుకొని ఉరి తీయాలని మండల మాల మహానాడు అధ్యక్షుడు దేబార్కి కిరణ్ డిమాండ్ చేశారు.స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్యుల కుటుంబాలకు ప్రభుత్వాలు పూర్తి రక్షణ కల్పించాలని కోరారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా వైద్యులు 24గంటల పాటు సాధారణ వైద్యసేవలు నిలిపివేసిన కారణంగా పేద ప్రజలు అనేక విధాల ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో దోషులను త్వరగా పట్టుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.రాష్ట్రంలో కూడా వైద్య సిబ్బంది రక్షణ చట్టాన్ని సవరించి కఠినతరం చేయాలని డిమాండ్ చేశారు.విచారణను వేగవంతంగా పూర్తి చేసి ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి నేరస్తులను కఠినంగా శిక్షించాలని దేబార్కి కిరణ్ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల మాల మహానాడు నేతలు బంగారు రమణ, కడారి అప్పారావు, చెలికాని బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి : వైద్యుల డిమాండ్

చీపురుపల్లిలో నిరసన ర్యాలీ..

చీపురుపల్లి: వైద్య విద్యార్థినిపై హత్యాయత్నానికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరపున శనివారం చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సుమారు 50 మంది వైద్యాధికారులు సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు. ఏపీ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్, ఏపీ పారామెడికల్ అసోసి యేషన్ సిబ్బంది, పిహెచ్సి మెడికల్ అసోసియేషన్ సిబ్బంది,గరివిడి చీపురుపల్లి, కోనూరు, బొండపల్లి తేట్టంగి, బొండపల్లి పీహెచ్ సిబ్బంది భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు పాల్గొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి ఎంపీ వి నాయక్ మాట్లాడుతూ వైద్యులకు వైద్య సిబ్బందికి సరైన భద్రత కల్పిం చాలని కోరారు. కలకత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన ఘోర దుర్ఘటన మరి ఎక్కడ జరగకుండా దోషులను త్వరితను పట్టుకుని శిక్షించాలని డిమాండ్ చేశారు. కలకత్తా లో వైద్య విద్యార్థులపై జరిగిన అత్యాచారానికి నిరసనగా చెప్పడానికి కార్యక్రమానికి మద్దతు పలుకుతున్నామని వారు తెలిపారు. అందుకుగాను ఈరోజు అత్యవసర సేవల మినహాయి ఏ విధమైన వైద్య సేవలను అందించే ప్రసక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ఎం ప్రసన్న కుమార్, డాక్టర్ కుమార్, డాక్టర్ అర్చన, డాక్టర్ త్రివేణి, డాక్టర్ చండీప్రియ, డాక్టర్ ఏ ప్రభాకర్ ప్రసాద్, ఏ తాజ్ కుమార్, సాయికిరణ్బలువు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్యులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి

నెల్లిమర్ల : వైద్యులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని నెల్లిమర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం డిసిఎస్ ఎల్ వినోద్ కుమార్ వెల్లడించారు. శనివారం నెల్లిమర్లలో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కలకత్తా ఆర్.కె.జి. వైద్య కళాశాల లో వైద్య విద్యార్థినిని హత్యాచారం చేసి చంపేసిన ఘటనను ఖండించారు. పని ప్రదేశాల్లో మహిళా వైద్యులు, సిబ్బంది కి ప్రభుత్వమే పూర్తి రక్షణ కల్పించాలి అన్నారు. వైద్య కళాశాలలో వైద్య విద్యార్థిని పై హత్యాచారాన్ని అన్ని మహిళా, ప్రజాసంఘాలు ఖండించాలని, బాద్యులు ఎంతటి వారైనా

చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కేసులో దాడికి పాల్పడిన వారిని బహిరంగా కఠినంగా శిక్షించి, మహిళలపై ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వమే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హత్యాచారంలో ప్రాణాలు కోల్పోయిన వైద్య విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గజపతినగరంలో వైద్య సిబ్బంది నిరసన

గజపతినగరం: ఇటీవల కాలంలో వైద్యు లపై జరుగుతున్న దాడులను గజపతి నగరం డాక్టర్లు ఖండించారు స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై శనివారం నిరసన తెలిపారు ఐఎంఏ పిలుపుమేరకు గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ జగదీష్ పర్యవేక్షణలో వైద్యులు సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి మానవహారం చేపట్టారు ఉదయం తొమ్మిది గంటల నుంచి 11 గంటల వరకు అత్యవసర సేవలు మినహాయించి వైద్య సేవలు నిలిపివేశారు.

వైద్యులకు రక్షణ లేదా ?

భోగాపురం: మండలంలో సుందరపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు నిరసన గళం వినిపించారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కలకత్తాలో అర్జీ కార్ ఆస్పత్రిలో ట్రెన్ డాక్టర్ హత్యను నిరసిస్తూ మండలంలోని సుందరపేట వైద్యశాల వైద్యులు శనివారం నిరసన చేపట్టారు. మండల కేంద్రమైన భోగాపురం లో ర్యాలీని చేపట్టారు. ప్రజారోగ్యం మా బాధ్యత అయినప్పుడు మా బాధ్యత ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు. ప్రాణం పోసే వారి ప్రాణం తీయకండి, బ్రతికించే వైద్యులను బలి తీసుకోవడం నేరమని పేర్కొన్నారు. వైద్యురాలు హత్య విషయంలో న్యాయం జరగలేదని అలాగే న్యాయం నిరాకరించబడిందని అన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. మెడికల్ ఆఫీసర్ వెంకటరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుందరపేట వైద్యశాల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: అవకతవకలకు పాల్పిడిన ఫీల్డ్ అసిస్టెంట్లను తక్షణమే తొలగించాలని ఉపాధిహామీ సామాజిక తనిఖీలలో వేతన దారులు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక శనివారం నిర్వహించారు. మండలంలోని వల్లూరు, పారసాం గ్రామాలకు చెందిన ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించాలని ఆయా గ్రామాలకు చెందిన వేతనదారులు పిడీ ఉమా పరమేశ్వరికి ఫిర్యాదు చేశారు. తనిఖీల్లో భాగంగా వివిధ గ్రామాల్లో బయటపడిన విషయాలను రిసోర్స్ పర్సన్లు వెల్లడించారు. జాబ్ కార్డులు మంజూరు చెయ్యడం లేదని పేర్కొన్నారు. ఎక్కువగా చెరువు పనులు మాత్రమే చేపట్టారని చెప్పారు. వల్లూరు గ్రామానికి సంబంధించి ఆరు నెలల క్రితం అడిగిన వారికి కూడా జాబ్ కార్డులు అందజేయలేదని స్థానికులు ఫిర్యాదు చేసినట్లు రిసోర్స్ పర్సన్ వెల్లడించారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్ కు బదులు ఆమె భర్త పనులు చేయిస్తున్నారని ఫిర్యాదు అందినట్లు చెప్పారు. ఇదే విషయమై గ్రామస్తులు పీడీకి ఫిర్యాదు చేశారు. అలాగే పారసాం గ్రామానికి చెందిన వేతనదారులు కూడా స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ ను తొలగించాలని కోరారు. స్పందించిన పీడీ వేతనదారుల ఫిర్యాదుపై విచారణ జరిపిస్తానని ప్రకటించారు. ఉపాధిహామీ ద్వారా కేవలం చెరువు పనులు మాత్రమే గాకుండా రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టాలని సూచించారు. ఎంపీపీ అంబళ్ల సుధారాణి, సౌత్ సెంట్రల్ రైల్వే సలహా మండలి సభ్యులు అంబళ్ల శ్రీరాములనాయుడు, టీడీపీ నాయకులు సువ్వాడ రవిశేఖర్, గేదెల రాజారావు, ఈవోపీఆర్డీ సింహాద్రి, ఏపీఓ అరుణ పాల్గొన్నారు.

అత్యాచార నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-తెర్లాం: కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్ అత్యాచార ఘటనను తీవ్రంగా ఖండిస్తూ పెరుమాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది శనివారం నిరసన తెలిపారు. తక్షణమే నిందితుడికి ఉరిసిక్ష విధించాలని డిమాండ్ చేశారు. మహిళపై భద్రత కల్పించాలని కోరారు. ఇటువంటివి జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులను అన్ని రకాలుగా ఆదుకుంటాం

మాజీ ఎమ్మెల్యే శఃబంగి శంబంగి

మృతులకు పూలమాలవేసి నివాళులు

విశాలాంధ్ర-బాడంగి: బాడంగి మండలం భీమవరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు తెర్లీ శ్రీనివాసరావు తండ్రి తెర్లీ సన్యాసి నాయుడు అనారోగ్యం క్షీణించడం తో శుక్రవారం అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు శనివారం ఉదయం సన్యాసినాయుడు బౌతికకాయనికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం బాడంగి మండల కేంద్రానికి చెందిన మాజీ వాలంటీర్ భర్త రాజన చంద్రశేఖర్ ఆకస్మిక మరణం చెందిన విషయం తెలుసుకుని ఆయన భౌతిక కాయనికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన సన్యాసిరావు కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని అన్నారు. అదేవిధంగా చిన్న వయసులోనే మృతి చెందిన రాజాన చంద్రశేఖర్ కుటుంబాన్ని కూడా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జడ్పీటీసీ పెద్దింటి రామారావు, తో పటు. పలువురు మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

విశాలాంధ్ర-జామి : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ ఇంట్లో అగ్ని ప్రమాదం జరి గింది. మండలంలోని జాగారం గ్రామంలో బస్టాండ్ సమీపంలో ఉంటున్న జాగరపు ఈశ్వరరావు ఎప్పటిలాగే శుక్రవారం రాత్రి తన ఇంట్లో కుటుంబంతో పాటు నిద్రించాడు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఇంట్లో ఒక్కసారిగా మంటలు రేగడంతో అందరూ భయాందోలన చెంది బయటకు వచ్చారు. ఈ మంటల్లో ఇంట్లో ఉన్న ఎలక్ట్రానిక్ ఇతర ఫర్నిచర్ తో పాటు తమ పిల్లలు ఉపయోగించే కంప్యూటర్, లాప్టాప్ లు సైతం పూర్తిగా దగ్ధమయ్యాయి. సంఘటన సమాచారాన్ని అందుకున్న ఎస్.కోట అగ్నిమాపక శాఖ వాహనం వచ్చి మంటలను అదుపు చేశారు. కానీ అప్పటికే ఇంట్లో ఉన్న మొత్తం విలువైన వస్తువులన్నీ దద్దమయ్యాయని బాధితుడు ఈశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు.

సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం...

కూటమి ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

ఏపియూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో

మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సమాజం లో జర్న లిస్టు ల పాత్ర కీలకం అని, నిరంతరం పని చేస్తున్న జర్నలిస్టు లో సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస రావు తెలిపారు. ఎపీయూడబ్లుజె 67వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఐ ఎం ఎ హాలు లో శనివారం జరిగాయి . ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పాలనలోనే పలు సంక్షేమ పథకాలు అమలు జరిగాయని గుర్తు చేశారు. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళతామన్నారు. చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు మాట్లాడుతూ గత పాలకులు విధానాలు వలన ఇబ్బందులు పడిన ప్రజలు ఇప్పుడు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్న తీరు మంచి పరిణామం అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా ఉందీ అంటే ఫోర్త్ ఎస్టేట్ విలువ లతో పనిచేయడం వల్ల అని కొనియాడారు.జర్నలిస్టు ల సమస్యలు పరిష్కారం కోసం తన తోడ్పాటు ఉంటుంది అని తెలిపారు. జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ పాలకులు, ప్రజాప్రతినిధులు జర్నలిస్టుల కోసం నిరంతరం పని చేసే విధంగా సంఘం చొరవ తీసుకోవాలని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఉండే లా కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే తామే వ్పుడూ జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరించలేదు అన్నారు. శాసనసభ సభ్యులు అదితి గజపతి రాజు, లోకం మాధవి, తోయక జగదీశ్వరి లు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం వర్కింగ్ జర్నలిస్టుల నిరంతరం పాటు పడుతున్నా రని అన్నారు.ప్రభుత్వానికి , ప్రజలకి వారది లా పనిచేస్తున్నారని అన్నారు. సమస్యల పై అలుపెరగని పోరాటం : ఏపీయూ డబ్యూజే రాష్ట్రఅధ్యక్షులు ఐవి సుబ్బారావు. జర్నలిస్టుల సమస్యలపై ఏపీయూ డ బ్యూజే అలు పెరగని పోరాటం చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు తెలిపారు. జర్నలిస్టుల పై పెట్టిన కేసులు ఎత్తివేయాలని, చతిస్ గడ్ లో తెచ్చిన రక్షణ చట్టం దేశ వ్యాప్తంగా అమలు చేయాలనీ, జర్నలిస్టుల సంక్షేమానికి తగు చర్యలు తీసుకోవాలని, గత ప్రభుత్వం ఇచ్చిన జీవో 38 రద్దు చేసి అందరికీ అక్రిడేషన్ మంజూరు చేయాలన్నారు. ఈ సమస్యల పై దశల వారి పోరాటాలు చేపడతామన్నారు. రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏచూరి శివ మాట్లాడుతూ 67 ఏళ్ళుగా జర్నలిస్టుల సంక్షేమానికి యూనియన్ కృషి చేస్తోందని అన్నారు. సర్ సివై చింతామణి కి నివాళులు: స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద ఉన్న సర్ సి వై చింతామణి విగ్రహానికి రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యా రాణి పూల దండ వేసి నివాళులు అర్పించారు. యునియన్ పతాకా విష్కరణ: ఏపి యూ డబ్ల్యూజే పతాకా విష్కరణ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు చేతులమీదుగా జరిపారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ ఏడీ రమేష్ , రాష్ట్ర నాయకులు పి ఎస్ ఎస్ వి ప్రసాద్, జిల్లా నాయకులు ఎం ఎస్ ఎన్ రాజు,రాధా కృష్ణ, మహాపాత్రో, పంచాది అప్పారావు, , వై ఎన్ పంతులు, బి.డేవిడ్ రాజు, లింగాల నరసింగరావు , ఐ ఎం ఎ రాష్ట్ర అధ్యక్షులు జేసీ నాయుడు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డా.,అశోక్, శ్రీనివాస్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు కొల్లూరు జగన్నాధ శర్మ,కార్యదర్శి సముద్రాల నాగరాజులతో పాటు, జిల్లాలో ఉన్న వివిధ చిన్న మధ్యతరహా పత్రికలకు సంబంధించిన పాత్రికేయులు,కొల్లూరు తిరుమలేశ్వరరావు,మంత్రి ప్రగడ రవికుమార్.శెట్టి గోవిందరావు ,ఆరవెల్లి శ్రీనివాసచారి కల్లెపల్లి శ్రీనివాసరావు ,అల్లు నన్నిబాబు,శిరాపు శ్రీనివాసరావు, దొడ్డి రామ సతీష్, పెనుమత్స సురేష్, హనుమలశెట్టి శంకర రావు, ఆనంద్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా బిజి అర్ పాత్రో, జైరాజు, పద్మ లకు యూనియన్ సభ్యత్వం అందజేశారు.

వరి నారుమడులు తడిచేలా స్ప్రే చేయాలి : ఏఓ స్వాతి

విశాలాంధ్ర-లక్కవరపు కోట: వర్షాభావ పరిస్థి తులు అనుకూలించలేని సందర్భంగా రైతులు వరి నారుమడులు తడిచే విధంగా స్ప్రే చేయాలని మండల వ్యవసాయ అధికారి స్వాతి తెలిపారు. శనివారం మండలంలోని రేగ, కల్లేపల్లి, తామరపల్లి గ్రామాలలో వరి నారుమడులను సందర్శించి పరిశీలించిన సందర్భంగా ఆమె తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ట్యాంక్ కి 19.19.19 -75 గ్రాములులేదా మల్టీకే 75 గ్రాములు చొప్పున మొత్తం నారుమడి తడిచేలాగా స్ప్రే చేయాలని రైతులకు సూచించారు ఈ విధంగా రైతులు సూచనలు పాటిస్తే తప్పకుండా వర్షాభావ పరిస్థితులు అనుకూలించేవరకు వరి నారుమడి నీటి ఎద్దడకు గురి కాకుండా బతకడానికి అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయ క్షేత్రంలో పర్యటించిన వ్యవసాయ అధికారి రవీంద్ర

విశాలాంధ్ర- శృంగ వరపుకోట: శృంగవరపు కోట మండలంలో వినాయకపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారి కె రవీంద్ర ఆధ్వర్యంలో పకృతి వ్యవసాయం లో భాగంగా క్షేత్ర సందర్శనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా కాలిబాటలు చూడటం జరిగింది అలాగే పంచ పత్రిక కాషాయం తయారు చేయడం జరిగింది పంచపత్ర కషాయానికి కావలసినటువంటి పదార్థాలు వేపాకు, కాము ఆకు, కాశీ ఫలమాకు సీతాఫల ఆకు, జామ ఆకులు ,మరియు నాటు ఆవు మూత్రం 20 లీటర్లు వీటిని ఉపయోగిస్తూ పంచ పత్ర కషాయం తయారు చేయడం జరిగింది ఈ కషాయాన్ని ఉపయోగించడం వల్ల పచ్చ పురుగు గొంగళి పురుగు వంటరి నివారించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారి కే రవీంద్ర తెలియజేశారు ఈ కార్యక్రమంలో విఏఏ రవి మరియు ఐసిఆర్పీలు, పాల్గొన్నారు.

మాజీ మంత్రి స్వర్గీయ పెనుమత్స సాంబ శివరాజు 91వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: మాజీ మంత్రి స్వర్గీయ పెనుమత్స సాంబ శివరాజు 91వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన స్వగ్రామం మొయిద విజయరాంపురలోని స్మృతి వనంలో సమాధి వద్ద ఎమ్మెల్సీ డాక్టర్ పివివి సూర్యనారాయణ రాజు(సురేష్ బాబు), ఎంపీటీసీ సభ్యుడు పెనుమత్స సంతోష్ బాబు, జడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, నాఫెడ్ మాజీ డైరెక్టర్ కేవీ సూర్యనారాయణ రాజు తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కేకు కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. అలాగే సౌత్ సెంట్రల్ రైల్వే సలహా మండలి సభ్యులు అంబళ్ల శ్రీరాములనాయుడు, నెల్లిమర్ల నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు సాంబశివరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నెల్లిమర్ల పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలను ఎమ్మెల్సీ ఏర్పాటు చేశారు. సాంబశివరాజు మనవడు సంతోష్ బాబు వృద్ధులకు స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అట్టాడ కృష్ణ, ఏపీ టూరిజం మాజీ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు ధవళ లక్ష్మణరావు, అట్టాడ శ్రీను, లెంక గోవింద్, పంచాది శ్రీరాముల నాయుడు, నల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దేశవాళీ వరి రకాలతో అధిక లాభాలు

విశాలాంధ్ర-గజపతినగరం : దేశవాళీ వరి రకాలతో అధిక లాభాలు లభిస్తాయని గజపతి నగరం వ్యవసాయ శాఖ ఏడిఏ కే మహారాజన్ ఆర్టీఎల్ ప్రకాష్ ఆర్టీవి హేమసుందర్ మండల వ్యవసాయ అధికారి సిహెచ్ ధనలక్ష్మి లు అన్నారు శనివారం మండలంలోని శ్రీరంగరాజపురం గ్రామంలో రమణమూర్తి పంతులకు చెందిన దేశ వాలి వరి రకం కు ఈక్రాప్ బుకింగ్ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు అన్ని రకాల పురుగులు తెగుళ్లకు గ్రోత్ ప్రమోటర్గా దశపర్ని కాషాయం పనిచేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో వి ఏ ఏ వినయ్ మరియు రైతులు పాల్గొన్నారు .

కరాటే పోటీల్లో ఆకాష్ ప్రతిభ

విశాలాంధ్ర-గజపతినగరం: హైదరాబాదులో ఇటీవల జరిగిన జాతీయస్థాయి కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్ 2024 పోటీల్లో గజపతినగరం మామిడి బంధ కాలనీకి చెందిన ఏడో తరగతి విద్యార్థి గజ్జల ఆకాష్ సత్తా చాటాడు ఆకాష్ కు ఈ పోటీల్లో బంగారు పతకాన్ని సాధించాడు ఈ విద్యార్థి మధు పాద సాయి గౌతమి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో చదువుతున్నాడు ఈ ప త కం సాధించడంలో ప్రిన్సిపల్ ఎస్ఎస్ నాయుడు మరియు పలువురు అభినందించారు.

యువత సమాజాన్ని నిశితంగా పరిశీలించాలి : ఇన్స్పెక్టర్ రవికుమార్

విశాలాంధ్ర-భోగాపురం : చదువుతోపాటు విద్యార్థిని విద్యార్థులు అందరూ సమాజాన్ని నిశితంగా పరిశీలించాలని సైబర్ నేరాల పైన అవగాహన కలిగి ఉండాలని ఇన్స్పెక్టర్ రవికుమార్ అన్నారు. స్థానిక కొమ్మూరు అప్పడు దొర మెమోరియల్ జూనియర్ కళాశాల విద్యార్థులతో,అలాగే ముంజేరు గ్రామస్తులతో ఇన్స్పెక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో డ్రగ్స్,సైబర్ క్రైమ్, మహిళల భద్రత, గురించి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జీవితంలో ఇంటర్మీడియట్ చదువే జీవిత గమ్యాన్ని నిర్దేశిస్తుందని అందుకే ఈ వయసులో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా అమ్మాయిలు ప్రమాదాన్ని ముందే ఊహించి వెంటనే తల్లిదండ్రులకు, పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. ఏ విషయమైనా పోలీసులు చెప్పడానికి భయపడవద్దని ధైర్యంగా పోలీస్ స్టేషన్కు వచ్చి మీ సమస్యలు తెలియజేయాలని తెలిపారు యువకులు ముఖ్యంగా డ్రగ్స్, మత్తు పదార్థాలు జోలికి వెళ్లి మీ భవిషత్ ను అదోగతిపాలు చేసుకోవద్దని చెప్పారు.మీకు బహుమతి వచ్చిందని ఫోన్లలో వచ్చే ప్రతీ మెసేజ్ ను క్లిక్ చేస్తే మీ వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్లకు చేరినట్టేనని తెలుపుతూ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్, 2000 కింద అన్ని రకాల సైబర్ నేరాలకు శిక్షలు అమల్లో ఉన్నాయన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు చేపడితే తీవ్ర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ కోసమే ఇంటింటా సర్వే

నగరపాలక కమిషనర్ ఎంఎంనాయుడు

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్లు అందివ్వాలన్న ఉద్దేశంతో ఇంటింటి సర్వే చేపడుతున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక సిబ్బందిని నియమించామన్నారు. వారంతా నగరంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఏ ఇంటికి కొళాయి ఉందో, కొళాయి లేదో వంటి వివరాలను నమోదు చేసుకుంటారన్నారు. మొత్తంగా నగరంలో ఉన్న కుళాయిలు ఎన్ని, లేనివి ఎన్ని, అనే నివేదికను రూపొందిస్తారన్నారు. అలాగే ఉన్న ఇంటి కొళాయిని ఎంతమంది వినియోగించుకుంటున్నారన్న వివరాలను సేకరిస్తారన్నారు. ఇందుకోసం ప్రతి ఇంటికి వచ్చే తమ సిబ్బందికి ప్రజలు సహకరించి వివరాలు అందివ్వాలని కోరారు. ఈ సర్వే వల్ల భవిష్యత్తులో కొళాయి కనెక్షన్లు అవసరమైన వారికి కూడా ఉపయుక్తంగా ఉంటుందన్నారు. సొంత ఇంటి వారే కాకుండా అద్దె ఇంట్లో ఉన్న వారు కూడా ఇంటి యజమానికి విషయాన్ని తెలియపరిచి ఇంటి పన్ను రసీదును తమ సిబ్బందికి చూపించాలని తెలిపారు. దీనివల్ల కుళాయి కనెక్షన్లు అందించే ఏర్పాట్లు చేస్తామన్నారు. కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేసేందుకు అవసరమైన ఇంటింటి సర్వేకి వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించి వివరాలు అందివ్వాలని కోరారు.

శ్మశానాన్ని వదిలేద్దామా..!

పట్టించుకోని నేతలు-మనకెందుకులే అంటున్న ప్రజలు

పనులు చక్కబెట్టుకుంటున్న హైవే నిర్మాణదారులు

విశాలాంధ్ర-జామి: నేడు సమాజంలో పనులు జరగాలంటే పోరాటాలు చేయాల్సిన పరిస్థితిలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దాదాపు 10వేల మందికి అవసరమైన శ్మశాన వాటిక కనుమరుగైపోతున్నా అటు గ్రామంలోని నేతలు గానీ పట్టించుకోవడం లేదు. మనకెందుకులే అని ప్రజలు కూడా తమ పనుల్లో బిజీగా గడిపేస్తున్నారు. మరణించిన వారికి కాస్త చోటు ఉండక పోద్దా.. అనే అలోచనలో గడిపేస్తున్నారు. చిన్నచిన్న గ్రామాలలో సైతం స్వర్గదామాలుగా పేర్లు పెట్టుకుని ఎంతో సుందరంగా శ్మశానాన్ని నిర్మించుకుంటే జామిలోని శ్మశానవాటిక కనుమరుగు కాబోతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. పేరుకు మండల కేంద్రం కానీ శ్మశాన వాటిక కూడా లేని గ్రామంగా పేరు సాధించనుంది. విశాఖ-రాయపూర్ హైవే నిర్మాణంలో శ్మశానవాటికి పూర్తిగా హైవే పరిదిలోకి వెళ్ళిపోయింది. ఈవిషయం ముందుగా తెలిసినా అటు అధికారులుగానీ, ఇటు నేతలు గానీ నోరు మెదపలేదు. ఇదే అదునుగా నిర్మాణదారులు తమ రహదారి పనులను పూర్తి చేసుకున్నారు. ఇప్పుడు కాస్తా హడావిడి జరిగినా వారు కాస్తాయినా పట్టించుకోలేదు.

ప్రత్యామ్నాయం కూడా కష్టమే.. పోరాటమే శరణ్యం..

శ్మశాన వాటికను వేరే ప్రదేశంలో ఏర్పాటు చేద్దామన్నా ఎక్కడా స్థలాలు లేకపోవడం విశేషం. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయం కష్టంగా మారింది. అయితే ప్రజలు శ్మశానవాటిక కోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తే తప్ప అధికారులలో చలనం రాదని కమ్యునిస్టు పార్టీల నేతల అభిప్రాయంగా చెబుతున్నారు. ఏదిఏమైనా శ్మశానం లేని గ్రామంగా పేరు సాదించేందుకు జామి గ్రామం సిద్దమవుతుందనేందుకు సందేహం లేదు. ఈపేరు రాకుండా కాపాడాల్సిన బాధ్యత ఇరుపార్టీల పెద్దలపైనే ఉందని గుర్తించాలి మరి..

సీసీ రోడ్, సీసీ డ్రైనేజి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణం పాతకుమ్మరి వీధిలో జడ్పీటీసీ నిధులు సుమారు 5 లక్షల రూపాయలు తో సీసీ రోడ్, సీసీ డ్రైనేజి నిర్మాణానికి చీపురుపల్లి జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష,ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంతం,సర్పంచ్ మంగళగిరి సుధారాణి, మాజీ జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, జిల్లా వైస్సార్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ, వైస్ ఎంపీపీ ప్రతినిధి పతివాడ రాజారావు ఎంపీటీసీ తదితరులు శనివారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాతకుమ్మరి వీధి ప్రాంతంలో రోడ్ డ్రైనేజి బాగా పాడైపోయి గోతులు ఏర్పడ్డాయి అని అలాగే డ్రైనేజి కూడా బాగా పాడయింది అని వార్డ్ లో మహిళలు పెద్దలు జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష,శ్రీనివాసనాయుడు దృష్టి కి తీసుకొని వెళ్లగా వెంటనే స్పందించి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకి తెలియజేసి జడ్పీలో నిధులు మంజూరు చేయించారన్నారు. మండలంలో ఎంపీపీ ఇతర నాయకులు సర్పంచ్ లు, ఎంపీటీసీల సహకారంతో మండలంలో ప్రతి పంచా యతీ పరిధిలో సమస్యలు గుర్తించి మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంతం,సర్పంచ్ మంగళగిరి సుధారాణి,%వఇ% జడ్పీటీసీ మీసాలవరహాల నాయుడు,జిల్లా వైస్సార్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,జిల్లా యువజన ఉపాధ్యక్షుడు బెల్లాన వంశీకృష్ణ,పట్టణ పార్టీ అధ్యక్షులు పతివాడరాజారావు,ఎంపీటీసీ లు కోరుకొండ దాలయ్య, గిరిడి రామదాసు, ముళ్ళు పైడిరాజు, వార్డ్ మెంబెర్స్ కరణం అది,కంచుపల్లి అశోక్,మహంతి ఉమా,అప్పికొండ అధిబాబు,జెమిని అప్పారావు,సతివాడ అధికృష్ణ, ప్రభాత్,శేఖర్ గుప్తా పాల్గొన్నారు.

జనసేన పార్టీలో 30 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని మేరకముడిదాం మండలంలో మర్రి వలస, బద్నాయనవలస, గ్రామానికి చెందిన 30 కుటుంబాలు వైఎస్ఆర్సిపి ని విడిచి జనసేన పార్టీ చీపురుపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ విసిని గిరి శ్రీనివాసరావు సమక్షంలో శనివారం జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విసినిగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ సిద్ధాంతాలు యువతలో చైతన్యాన్ని నింపుతున్నాయి అన్నారు. పార్టీ సిద్ధాంతాలకు లోబడి ఆకర్షితులైన ఎంతో మంది యువత పార్టీలో చేరుతున్నారన్నారు. భవిష్యత్తులో జనసేన పార్టీ బలమైన శక్తిగా పుంజుకుంటుందని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారికి సాదరంగా కొండువలు కప్పి విసిన గిరి శ్రీనివాసరావు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ కోట్ల కృష్ణులు పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మెరకముడిదాం మండలం గాదెల మర్రివలస గ్రామంలో ని గొర్లె రామునాయుడు ఆధ్వర్యం నూతనంగా ఏర్పాటుచేసిన జనసేన పార్టీ లిలిజెండా ఆవిష్కరణలి జనసేన పార్టీ ఇంచార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. మెరకముడిదాం మండలం జనసేన మండల పార్టీ అధ్యక్షులు రౌతు కృష్ణవేణి నాయుడు అధ్యక్షతన, పార్టీలో చేర్పులు జరగడం హర్షణీయ మన్నారు. జనసేన పార్టీలో చేరిన వారిలో బద్నాయుని వలస గ్రామం నుంచి గొర్లె రాము నాయుడు,జ్యోత్స్న,పద్మ,తిరుపతి,సత్యం, రామారావు, యశోద, తిరుపతి, ఈశ్వర్రావు, ధనుంజయ్ పాత్రాంకి అప్పలనాయుడు ,పిన్నింటి పవన్త,దితర కుటుంబాలు వారు ఉన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ కోట్ల కృష్ణ, జనసేన సీనియర్ నాయకులు సాగి శివాజీ రాజు,బంటుపల్లి గౌరీ శంకర్ప సత్యనారాయణ లెంక జగదీష్ ఈశ్వరరావు పైల ధనంజయ కిరణ్ సాయి జనసేన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర సమరయోధులు గొర్రిబాటి పేరును కొనసాగించాలి

కొప్పల వెలమ సంఘం ప్రతినిధులు డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: తాటిపూడి రిజర్వాయర్ కు స్వాతంత్ర సమరయోధులు, గొర్రిబాటి బుచ్చప్పారావు పేరును కొనసాగించాలని కొప్పల వెలమ సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక కామాక్షి నగర్ లో ఉన్న కొప్పల వెలమ సంక్షేమ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘ ప్రతినిధులు మాట్లాడారు. ఈ సమావేశంలో కొప్పుల వెలమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిలపర్తి పరదేశి నాయుడు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, ఉత్తరాంధ్రకు శ్రేయోభిలాషి అయిన స్వర్గీయ గొర్రిబాటి బుచ్చప్పారావు పేరును గతంలో తాటిపూడి రిజర్వాయర్ కు పెట్టడం జరిగిందని, ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జీవో కూడా జారీ చేసిందని అన్నారు. అయితే తాజాగా కూటమి ప్రభుత్వం ఆ జీవోను రద్దుచేసి కొత్త జీవో విడుదల చేసిందని దాని ప్రకారం బుచ్చప్పారావు పేరు తొలగించినట్లుగా తాము భావిస్తున్నామని అన్నారు. స్వర్గీయ గొర్రిబాటి బుచ్చప్పరావు హయంలో తాటిపూడి రిజర్వాయర్ కోసం ఊరూరా తిరిగి కార్పస్ నిధులు సేకరించి రిజర్వాయర్ నిర్మాణానికి ఆయన ఎనలేని కృషి సాగించారన్నారు. దాని ఫలితంగా తాటిపూడి రిజర్వాయర్ ఏర్పాటై తాగునీరు, సాగునీరు అందుతుందని అన్నారు. కొప్పల వెలమ సంక్షేమ సంఘ భవనం అధ్యక్షుడు చలుమూరి వెంకటరావు, జిల్లా అధ్యక్షుడు బొత్స వరప్రసాద్, అర్బన్ అధ్యక్షుడు యాండ్రాపు తాతబాబు మాట్లాడుతూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో ప్రకారం తాటిపూడి రిజర్వాయర్ కు గొర్రిబాటి బుచ్చప్పారావు పేరు తొలగించే విధంగా ఉందన్నారు. మరలా ఆయన పేరును తాటిపూడి రిజర్వాయర్ కు కొనసాగించాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇందు నిమిత్తం రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందించగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ఈ సమావేశంలో దొగ్గ దేవుడు, కరక గోపాలరావు, ఎస్ వి వి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లాల తైక్వాండో పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఎంతో అట్టహాసంగా తైక్వాండో అంతర జిల్లాల రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలు రాజీవ్ ఇండోర్ స్టేడియం వద్ద మంత్రి కొండపల్లి శ్రీనివాస్, శాసనమండలి సభ్యులు రఘువర్మ, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు చేతుల మీదుగా పోటీలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తైక్వాండో రోజురోజుకు అంచలంచెలుగా బాగా ప్రాచుర్యం పొందుతుందని అలాగే జాతీయ స్థాయిలో జరిగే పోటీలలో ఫలితాలు సాధించేందుకు ప్రయత్నం చేయాలన్నారు.శాసనమండలి సభ్యులు రఘువర్మ, ఎమ్మెల్యే అదితి గజపతిరాజులు మాట్లాడుతూ అమ్మయిలు ఆత్మరక్షణ తో పాటు స్పోర్ట్స్ లో రాణించడం హర్షనీయం అని ఈ పోటీలలో మంచి ప్రతిభ కనపరచాలని కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అధ్యక్ష, కార్యదర్శులు గురాన అయ్యలు, సిహెచ్ వేణుగోపాల్ రావు మాట్లాడుతూ ఈ పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల నుంచి జూనియర్ మరియు సీనియర్ విభాగలలో 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారని ఈ పోటీలలో బంగారు పథకాలు సాధించిన వారు సెప్టెంబర్ 7,8,9 ఆగ్రా నందు జరుగబోవు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన చిరంజీవి యువత

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : జిల్లా చిరంజీవి యువత, అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ మరియు అంజనీ పుత్ర చిరంజీవి బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా శనివారం వైస్సార్ నగర్ సరస్వతి నగర పాలక ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా చిరంజీవి యువత ఉపాధ్యక్షులు, జనసేన యువ నాయకుడు పిడుగు సతీష్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) మాట్లాడుతూ పర్యావరణానికి అందరూ నడుంబిగించాలని ఉద్దేశ్యంతో మెగాభిమానులకు, అఖిలభారత చిరంజీవి యువత పిలుపునిచ్చిందని.. అందులో భాగంగా మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ బాధ్యత కూడా చిరంజీవి యువత తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చిరంజీవి యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి, జనసేన పార్టీ యువ నాయకులు లోపింటి కళ్యాణ్,చిరంజీవి యువత ప్రతినిధి, జనసేన పార్టీ మైనారిటీ యువ నాయకులు హుస్సేన్ ఖాన్, జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ నాయకులు సయ్యాధుల సంతోష్ కుమార్, టీడీపీ డివిజన్ ఇంచార్జి వసంత వెంకటరావు,పాఠశాల చైర్మన్ భవాని,కవిత,దుర్గ,పుష్ప విక్కీ,సాయి,సలీం,లంకపట్నం కుమార్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ..

పెదమేడపల్లి మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఎన్నిక ప్రశాంతం

విద్యా కమిటీ చైర్మన్ గా రెడ్డి గౌరినాయుడు వైస్ చైర్మన్ గా బందారు ఈశ్వరమ్మ

విశాలాంధ్ర-మెంటాడ: గత వారం రోజుల క్రితం జరిగిన పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు నేపథ్యంలో పెదమేడపల్లి గ్రామంలో గల ఏపి మోడల్ స్కూల్ లో రెండు వర్గాల మధ్య విభేదాలతో వాయిదా పడడం విధితమే. ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం శనివారం మరల రీ పోలింగ్ నిర్వహించారు. సందర్భానుసారంగా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. విద్యా కమిటీ చైర్మన్ గా రెడ్డి గౌరి నాయుడు ,వైస్ చైర్మన్ గా బందారు ఈశ్వరమ్మ, 15 మంది కమిటీ మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన కమిటీ మెంబర్లు, చైర్మన్, వైస్ చైర్మన్ లు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని చేతులెత్తి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పాఠశాలలో కమిటీ సమావేశం పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నెలకొకసారి ఏర్పాటు చేయాలని పాఠశాల కమిటీ చైర్మన్ మెంబర్లు కోరారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన సమయంలో. అన్నం ,సాంబారు, పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థిని ,విద్యార్థులతో మాట్లాడుతూ నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా అంటూ కమిటీ మెంబర్లు ఆరా తీశారు. నూతనంగా ఎన్నికైన విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ,కమిటీ మెంబర్లకు స్కూల్ టీచర్ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. .ఈ కార్యక్రమంలో ఎంఈఓ వర్మ, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాలవలసలో ప్రశాంతంగా ఎస్ఎంసి ఎన్నిక

విశాలాంధ్ర -గుర్ల: మండ లంలోని పాల వలస ఉన్నత పాఠశాల లో శనివారం నిర్వ హించిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి, ఒక్కొ తరగతికి ముగ్గురు చొప్పున మొత్తం 24 మంది సభ్యులు ఎన్నిక కాగా వారంతా చైర్మన్గా పొట్నూరు పాపినాయుడు ను, వైస్ చైర్మన్ గా తోట గౌరీశ్వరి ను ఎన్నుకున్నారు ఎన్నికైన వారికి ఎంపీపీ పొట్నూరు ప్రమీల, పొట్నూరు సన్యాసినాయుడు,వైస్ ఎంపీపీ తోట తిరుపతి రావు, బుర్లె శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ వల్లూరు రాము,పున్నపురెడ్డిపేట, గూడెం సర్పంచులు శుభాకాంక్షలు తెలిపారు, కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

3 పాఠశాలల్లో ఎస్ఎంసి ఎన్నికలు

విశాలాంధ్ర-దత్తిరాజేరు : మండలంలో గల ఎం లింగాల వలస గ్రామం మండల పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు ఆధ్వర్యంలో ఎస్ఎంసి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో చైర్మన్ గా ఇనుముల అప్పలనాయుడు, వైస్ చైర్మన్ గా బూర్లి ఈశ్వరమ్మ ఎన్నికయ్యారని తెలియజేశారు. అదే విధంగా జగన్నాధపురం, పెదకాద గ్రామాల్లో కూడా ఎన్నికలు జరిగాయని. 4 గ్రామాల పాఠశాల లో కోరం లేక ఎన్నికలు వాయిదా పడ్డాయని మండల విద్యాశాఖధికారి తెలియజేసారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశం

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండలం లోని జెడ్పి హెచ్ ఎస్ పాఠశాల లో శనివారం పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెర్లాం కాంప్లెక్స్, నందబలగ కాంప్లెక్స్ లలో పని చేస్తున్న ఉపాధ్యాయులు హాజరయ్యారు . ఉపాధ్యాయుల అభిప్రాయాలను షేర్ చేసుకొని బోధనలో మెళకువలు పెంపొం దించుకొని మెరుగైన బోధన చేసేలా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం కోసం టీచ్ టూల్ కార్యక్రమం గురించి వివరించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఛైర్మన్ ఎస్ ఎస్ ఎమ్ రమేష్, రిసోర్స్ పర్సన్ లుగా జీ . శంకరరావు, కే.రాము సి ఆర్ ఎమ్టి పి.సర్వేశ్వరావు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాను సక్రంగా ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర -బాడంగి: మండలంలో ఉన్న బూత్ లెవెల్ అధికారులంతా ఓటర్ల జాబితాను సక్రంగా ఉండేందుకు కావలసిన చర్యలను తీసుకోవాలని తాసిల్దార్ సుధాకర్ అన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో శనివారం బూత్ లెవెల్ అధికారుల సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 నాటికి ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా సక్రంగా ఉండే విధంగా అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఓటర్ల ఫోటో సక్రంగా లేకపోయినా, ఇంటి అడ్రస్ సక్రంగా లేకపోయినా వాటిని సరి చేయాలని ఆయన కోరారు. చనిపోయిన వారి పేర్లను వెంటనే తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు లభించే విధంగా చర్యలు తీసు కోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాజేశ్వరి తోపాటు ఆర్ఐ, వీఆర్వోలు, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఎల్ఎం సెంట్రల్ టీం విజిట్



విశాలాంధ్ర-గంట్యాడ : ఎన్ ఆర్ ఎల్ ఎం బృంద సభ్యులు సంజయ్ గిరి ముకేశ్ సునీల్ మండల సమాఖ్య పాలకవర్గ సభ్యులతో మండల సమాఖ్య ఆర్థిక సుస్థిరత సాధించడానికి సభ్యులు తీసుకున్న చర్యలు గురించి తెలుసుకోవడం జరిగినది జాతీయ స్థాయిలో గత రెండు సంవత్సరాల కాలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డులు పొందిన విధానము గురించి అడిగి తెలుసుకున్నారు మండల సమైక్య కార్యాలయంలో సాక్ష్యం సెంటర్ పనితీరును తెలుసుకున్నారు డిజిటల్ లావాదేవీలపై సభ్యులకి ఏ విధంగా అవగాహన కల్పిస్తున్నారనే విషయం సిఆర్పిలను అడిగి తెలుసుకున్నారు. కొటారుపల్లి గ్రామంలో ఉన్న ధనలక్ష్మి మహిళా పొదుపు సంఘ సభ్యులతో ముఖాముఖి మాట్లాడారు మండలంలో ఫైనాన్షి లెటర్ సిపైన శిక్షణ పొందిన సిఆర్పి లతో ముఖాముఖి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అదనపుసంచాకులు సావిత్రి జిల్లా డిఆర్డిఏ జిల్లా పీఎం రాజకుమార్ ఏరియా కోఆర్డినేటర్ ఎన్ ఆదయ్య జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బంగారమ్మ ఏపీఎం శ్రీనివాస్ ఏపీఎం లు అనురాధ సూర్యనారాయణ శైలేష్ సీసీలు చినబాబు అచ్చమనాయుడు గౌరీశ్వరి వివోఏలు పాల్గొన్నారు.